epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 01 | సంచిక : 130 | శుక్రవారం | 11.10.2024

# సద్దుల సంబురం

## అంబరాన్నంటి సద్దుల బతుకమ్మ వేడుకలు

ఉమ్మడి వరంగల్ జిల్లాలో సద్దుల బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. మన సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా మహిళలు బతుకమ్మ ఉత్సవంలో పాల్గొని  ఆటపాటలతో పండుగ వైభవాన్ని చాటి చెప్పారు. జనగామ జిల్లా కేంద్రంలోని బతుకమ్మ కుంట వద్ద ఏర్పాటు చేసిన వేడకల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. *- జనగామ, మన చౌరాస్తా*

2లో..





General News







# సద్దుల సంబురం

ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు









Local News



# డాక్టర్లు అందుబాటులో ఉండాలి

- **జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

**స్టేషన్‌ఘన్‌పూర్ , మన చౌరాస్తా :** స్టేషన్ ఘన్పూర్ మండల కేంద్రం లోని కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాజరు రిజిస్టర్ ను పరిశీలిం చారు. ఓ.పి.రిజిస్టర్ ను పరిశీలిస్తూ ఓ.పి.పెంచాలన్నారు. వార్డును సందర్శించి అక్కడ వైద్యం పొందుతున్న 9మంది పేషంట్లతో మా ట్లాడారు. వైద్యం అందుతున్నదా, భోజనం, టిఫిన్ సమయానికి అం దిస్తున్నారా, అని ప్రతి ఒక్కరిని అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ పరిశుభ్రత పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. నిరంతరం ఇదే విధంగా ఉంచాలన్నారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ డి.ఎస్.వెంకన్న , డాక్టర్ లు, వైద్య సిబ్బంది ఉన్నారు.



## దుర్గదేవి అలంకరణలో
# చండిక అమ్మవారు

శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం 8వ రోజు శ్రీ దుర్గాదేవి అలంకరణలో చండిక అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారికి పంచామృత అభిషేకం, కుంకుమార్చన, చండీ హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు పాల్గొన్నారు.

- పాలకుర్తి , మన చౌరాస్తా

# యంగ్ ఇండియా ఐఆర్ ఎస్ స్కీమ్

- **స్టేషన్‌ఘన్‌పూర్‌కు స్కూల్ కాంప్లెక్స్ మంజూరు**

**జనగామ , మన చౌరాస్తా :** యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పథకం కింద జిల్లాలోని స్టేషన్ఘన్పూర్ లో స్కూల్ కాంప్లెక్స్ మంజూరైనట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ కింద విద్యాశాఖ ఆధ్వర్యంలో మొదటి పేస్ క్రింద 28 ప్రాంతాలలో స్కూల్ కాంప్లెక్స్ లు మంజూరు కాగా అందులో జనగామ జిల్లాలోని స్టేషన్ ఘన్పూర్ ఒకటని కలెక్టర్ తెలిపారు. నియోజకవర్గం ఎమ్మెల్యే కడియం శ్రీహరి కృషితో జనగామ జిల్లాలోని స్టేషన్ఘన్పూర్ లో స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టనున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని అందులో భాగంగా ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనార్టీస్ నిరుపేద విద్యార్థిని, విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో నాణ్యమైన విద్యను అందించాలని గొప్ప ఉద్దేశంతో రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేసి వసతులు కల్పిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు.

# పద్మాక్షి గుండం సందర్శించిన సీపీ

**హనుమకొండ, మన చౌరాస్తా :** సద్దుల బతుకమ్మ వేడుకలను పురస్కరించుకొని పోలీస్ బందోబస్తు ఏర్పాట్ల పై వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేశారు. ఇందులో భాగంగా పద్మాక్షి గుండాన్ని సందర్శించి భద్రత ఏర్పాట్ల పై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యం బతుకమ్మ నిమజ్జనం చేసే సమయం మహిళలను అప్రమత్తం చేయడంతో పాటు పోలీస్ సిబ్బందిని నిమజ్జన ప్రదేశంలో విధులు నిర్వహించే విధంగా అధికారులు తగు చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. పోలీస్ కమిషనర్ వెంట స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ జితేందర్ రెడ్డి, హనుమకొండ ఇన్స్ స్పెక్టర్లు సతీష్,సీతారెడ్డి, సుజాత వున్నారు.



# బతుకమ్మ ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎమ్మెల్యే పల్లా

**చేర్యాల, మన చౌరాస్తా :** చేర్యాల మండల కేంద్రంలోని కుడి చెరువు దగ్గర బతుకమ్మ ఏర్పాట్లను జనగామ ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి పర్యవేక్షించారు. నియోజకవర్గంలో మహిళలందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశాడు తెలంగాణ అస్తిత్వానికి సాంస్కృతిక జీవనానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని, బతుకమ్మ పండుగ విశిష్టత గుర్తించి నాటి రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించిందని అన్నారు. ఏర్పాట్లలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. వీరి వెంట మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూపారాణి, వైస్ చైర్మన్ నిమ్మరాజీవ్ రెడ్డి, కౌన్సిలర్లు పచ్చిమట్ల సతీష్, మంగోల్ చంటి ఆడపు నరేందర్, ముస్త్యాల తార యాదగిరి టిఆర్ఎస్ నాయకులు అంకుగారి శ్రీధర్ రెడ్డి గోనెహరి, మంచాల కొండయ్య పచ్చిమట్ల మానస తదితరులు పాల్గొన్నారు



# ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**చేర్యాల, మన చౌరాస్తా :** చేర్యాల మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా పూర్తిగా అమలు చేసిన పరిస్థితి లేదని రైతులకు సకాలంలో రైతుబంధు అందించకుండా, రైతు రుణమాఫీ కి అనేక షరతులు పెట్టి రైతులను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర పండుగలను నిర్లక్ష్యం చేస్తూ బతుకమ్మ జరుపుకుంటున్న మహిళలకు కానుకలు ఇస్తామని ఆశ చూపి మోసం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తీరు మార్చుకొని ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. దసరా పండుగ తర్వాత ప్రజలను ఏకం చేసి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు శెట్టి పెల్లి సత్తిరెడ్డి చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్ల బండి భాస్కర్ బోయిని మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# మెంటల్ హెల్త్ పై అవగాహన సదస్సు

**వరంగల్ , మన చౌరాస్తా :** వరంగల్ కోర్ట్ మీటింగ్ హాల్లో ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ , హన్మకొండ డిస్టిక్ జడ్జ్ ఆధ్వర్యంలో మెంటల్ హెల్త్ డే కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముందుగా జిల్లా ప్రిన్సిపల్ జడ్జిలు వరంగల్ , హనుమకొండ మాట్లాడుతూ మానసిక సమస్యలు వృత్తి ధర్మంలో అధిగమించడానికి కావలసిన సలహాలు సూచనలపై మాట్లాడి వాటి నివారణ ను వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తెలిపాలని కోరారు. డీఎంహెచ్ వో వెంకటరమణ మాట్లాడుతూ మానసిక రోగము మనిషి తను ఏర్పరచుకున్నదే కానీ దానివలన మనిషి శారీరకంగా మానసికంగా ఆర్థికంగా సామాజికంగా కుటుంబ పరంగా బంధుమిత్రుల సంబంధాలతోటి సాధారణంగా ఉండలేకపోతున్నారని అన్నారు.

మన చౌరాస్తా
11.10.2024 శుక్రవారం



# మెరిసిన కీర్తి

**మన చౌరాస్తా, సినిమా :** తొలి చిత్రంతోనే సూపర్ హిట్ అందుకుని తెలుగు అడియన్స్ మనసులు దొచేసింది హీరోయిన్ కీర్తి సురేష్. ఆ తర్వాత మహానటి సినిమాతో అలనాటి హీరోయిన్ సావిత్రిని మరిపించింది ఈ అమ్మడు.. ఈ మూవీలో తన నటనకు సినీ క్రిటిక్స్ ప్రశంసలు , జాతీయ స్థాయిలో అవార్డ్ అందుకుంది. గ్లామర్ రోల్స్ కాదు.. లేడీ ఓరియెంటెడ్ సినిమాలతోనూ ప్రేక్షకులను మెప్పిస్తుంది ఈ చిన్నది.. తెలుగుతో పాటు.. తమిళంలోనూ ఎన్నో సూపర్ డూపర్ హిట్ చిత్రాల్లో నటించింది. సెలబ్రెటీ ఫ్యామిలీ నుంచి సినీరంగంలోకి అడుగుపెట్టినప్పటికీ అందం.. అభినయంతో ఇమేజ్ సొంతం చేసుకుంది. నేను శైలజ సినిమాతో తెలుగు చిత్రపరిశ్రమలోకి అడుగుపెట్టిన కీర్తి.. తెలుగులో అనేక చిత్రాల్లో నటించిన కీర్తి.. ఇటీవలే రఘుతాత సినిమాతో అడియన్స్ ముందుకు వచ్చింది. అలాగే హిందీలో బ్యాక్ టూ బ్యాక్ ఆఫర్స్ అందుకుంటుంది. కంటెంట్ నచ్చితే హీరోయిన్ పాత్రలే కాదు సిస్టర్ రోల్స్ చేసేందుకు రెడీగా ఉంటుంది. రజినీకాంత్, మెగాస్టార్ చిరంజీవి చిత్రాల్లో చెల్లెలి పాత్రలు పోషించిన సంగతి తెలిసిందే. ఇక సోషల్ మీడియాలో కీర్తి చాలా యాక్టివ్. తాజాగా సోషల్ మీడియాలో కీర్తి షేర్ చేసిన ఫోటోస్ చాలా ట్రెండ్ అవుతున్నాయి. పింక్ చీరకట్టులో మరింత అందంగా మెరిసిపోతుంది కీర్తి. హిందీలో వరుణ్ ధావన్ సరసన ఓ ప్రాజెక్ట్ చేస్తుంది కీర్తి. అలాగే మరో సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది.